ఉ॥ అంబుజనాభునిం గనెడు ♦ వ్యాజమునన్ జని పారిజాత పు
ష్పం బొకఁ డిచ్చి యాతని స♦భార్యముగాఁ దన పారిజాత వృ
క్షంబును సంగ్రహింపఁ దమకంబునఁ బంపితి నంచు నన్వరో
ధింబలె నాసురేశ్వరుఁడు♦దెప్పునో? లేక బహూకరించునో? 2

నా కిట్టి సందియ మేల? అనాఁడు నన్నుంబోలు దేవర్షులఁ దిరస్క-రింపఁబూనునా? జగన్నాటకసూత్రధారుం డగు వాసుదేవుని మాయ లెఱుంగకుండునా? కావున నాకీ విషయంబున సంశయ మనవసరము. కాని నాఁటి పారిజాతపుష్పవృత్తాంతంబుఁ దలపోయ సిగ్గువొడముచున్నది. నే నొకటిఁదలచిన దైవము వేఱొకటిఁ దలఁచుటం జేసి యా కార్యము తాఱుమాఱయ్యె.

సీ॥ సరససౌభాగ్యశ్రీ♦స్ఫూర్తిఁ దాఁ దెచ్చిన యిం
ద్రోపేంద్రులకు వైర ♦ ముప్పతిల్లెఁ
బారిజాతలతాంత♦పరిమళమ్మునఁ జొక్క-
పందా్రణి కయ్యది ♦ మ్మాగ్యమయ్యె
నపరమాదేవి♦యైన వైదర్భికిఁ
బనుగుపెల్లోఁ ద♦పంపులయ్యె
నాత్మేశ్వరానుగా♦గాంధకు సత్యక
పజయంబునకు మాఱు ♦ విజయమయ్యె
తే॥ గీ॥ కలహ మొనగూర్ప నాఁకిలి ♦ తోలఁగెఁగాని
సాటివారలలో మొగ♦మాటమయ్యె
నకట! కలహప్రియుండ్వనా! ♦ వికటలీల
నెట్టి చిట్టల సంఘటి♦యించినావు! 3

(యోజించి) కానిమ్ము. యింతమాత్రమున నారంభించిన కార్యముఁ బరిత్యజింతునా? నాకలహప్రియత్వము సర్వలోకోపకారి గాన మఱలఁ బ్రియత్న మొనర్చెద. శచీదేవిని సంతసింపజేయు నెపమ్మున శ్రీకృష్ణుండు భార్యావిధేయుఁడుగాక భర్తృవిధేయుఁ డని నిరూపించెద. సత్యభామకీ మిషచేఁ బ్రేమకును భక్తికిని గల తారతమ్యముం జూపి భక్తురాలిం జేసెద. ఇందులకు సర్వసత్కార్యసహాయుం డగు శ్రీమన్నారాయణుండు తోడ్పడుఁగాత! (నిష్క్రమించుచును.)

శచి—ప్రాణేశా! ఎన్ని పర్యాయములు నేను నుడువవలయును? పారిజాతనష్టంబున కేను దుఃఖింప. నాకియ్యెడ సంభవించిన పరాభవంబునకు దుఃఖిల్లెద. దేనినైన నోర్వవచ్చుఁగాని పరాభవ మోర్చుట కష్టముగదా!

ఇంద్ర—దేవీ! ఇంకను నీవు దానిని మఱువలేవా? కడచినదానికి వగచుట నినుబోలు శేముషీవతుల లక్షణము గాదుసుమా!

శచి—అవును. చేయలేనివారిందఱు నిట్లే చెప్పుదురు.

ఉ॥ అమ్మొయి మిమ్ముఁ గెల్చి యనురాగముఁ గైకొనినట్టి కృష్ణు మీ
తమ్ముఁడు, దేవదేవుఁడు, స్వ♦నాథవశుం డని స్తోత్రుఁగాక, రో
ష మ్మొకటి తోడికోడలగు ♦ సత్య యొసంగ్చిన యప్పరాభవం
బెమ్మెయి సైఁచుదాన హృద♦యేశ్వర! యింత సహింగ నేరరే?

ఇంద్ర—(స్వగ) తోడికోడండ్రెన్నఁగవు లన్నదమ్ముల సఖ్యంబునకు వేఱుపురుగులుగదా! (ప్రకా) దేవీ! కొంచెము సైఁచియుండుము. కాలక్రమంబున నన్నియుఁ జక్కఁబడును. ఇట్టిదుఃఖమ్ముల మాన్పఁ గాలభిషగ్వరుండే సమర్థుఁడు.

శచి—నాథా! ఏమి మీయోదార్యవచనములు! విసిచే (అర్ధోక్తిలో)

ఇంద్ర—దేవి! గురువర్యుఁ డిట్లు వచ్చుచున్నాఁడు.

(బృహస్పతి ప్రవేశింప శచి యింద్రులు నమస్కరింతురు.)

బృహ—ఇష్టకామ్యార్థసిద్ధిరస్తు. (ఇంద్రుఁ డొసఁగిన ముందు చూపనాసీనుఁడై) దేవేంద్రా! ఈవిసముగా నేఁ గొలువుకూటమునకు రాకుంటివి. సురరాజ విట్లు రాజధర్మంబుల నిర్వర్తింపకుండుట న్యాయమా?

ఇంద్ర—గురూత్తమా! ఏమిసేయుదు మనమున? నారదుని మూలంబున నిట్టి యిక్కట్టులపాలైతిని. అతనిఁ బారిజాతసుమంబును ద్వారకకుం గొనిపోవకయున్న నిట్టిచిక్కులు పుట్టియుండవు.

కం॥ కలహప్రియుఁ డని తెలిసియు
జలజాసనసూతి యను ♦ దను విచ్చుటచేఁ

కృష్ణ—గోలా! నీకు శంకలన్నియు జేపటింకో నిర్మూల మగు. అంతట నీవు ధన్య వయ్యెదవు.

సత్య—నిక్కవముగా ధన్య నయ్యెద. ఇదంతయు నారదమునీంద్రుని యొక్కయు మీయొక్కయు ననుగ్రహఫలమే గదా! ఇంక రండు. లోని కేఁగుదము.

కృష్ణ—(స్వగ) చేవు సత్య నిక్కముగా ధన్యయగుఁగాని, తా ననుకొనునట్లు కాదు. (ప్రకా) సత్యా! రమ్ము.

(నిష్క్రమింప యవనిక పడును.)


# కోకిల.

గ్రంథకర్త—పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు.

ఇది శృంగార కరుణ హాస్య రసములకు పానుగంటివారి నాటకములలో నెల్ల మిన్న. ప్రేమకై తలిదండ్రులవీడిన కోకిల ప్రణయగాథ యొకవైపు—పరాంగనాసక్తచిత్తపాపి యగు మోహనునికై ప్రాణమర్పింప సాహసించిన బుద్ధిమతి నిర్మల ప్రేమ యొకవైపు—కామ్యసంతృప్తియే పరమావధిగా భావించు పణ్యాంగన యగు భ్రమరికా మోహము మరియొకవైపు యుత్తేజకత్వ మొసంగుచుండ స్త్రీ, పురుషుఁడగుటయు—పురుషుడు స్త్రీయగుటయు, సతియే తండ్రికిని—ధవునకును యురిశిక్ష విధించుటయు మున్నగు విచిత్రాద్భుత సంఘటనలతో నలరారుచు కల్యాణత్రయములతోఁ బ్రాకృత ప్రేక్షకుల తన్మయుల జేసి భళీయనిపించు నాటకరాజము. వెల రు 1-0-0 మాత్రమే.

వలయువారు ఇట్లువ్రాయవలెను :—

కురుకూరి సుబ్బారావు అండ్ సన్, సరస్వతీ బుక్కుడిపో,
రాజమండ్రి. బెజవాడ.

తత్త్వము నెఱిఁగి భక్తిమహత్త్వ మెఱిఁగి
పరమధామంబుఁ గాంతురు బ్రహ్మతనయ !

నార— దేవా! ఏతద్వ్రతమాహాత్మ్యశ్రవణంబున నెంతయు ధన్యుండ నైతి.

కృష్ణ—నారదా! ఎల్లరు దీని గ్రహించి ముక్తిఁగాంతురుగాక! ఇఁక దానమంటపమునకేగుదము రమ్ము. (నిష్క్రమింతురు.)


క్రొత్తనాటకము.

భోజకాళిదాసనాటకము

గ్రంథకర్త: శ్రీ ముదిరాజు రామానుజరావుగారు.

ఇందు కాళిదాసు వివాహము నప్పుడు చేసిన యల్లరి, 'నవ్వము' అని వ్రాయబెట్టిన సుప్రసిద్ధావమానము. కాళిదాసు గర్భాదానము గదిలో చేసిన వెఱ్ఱిచేష్టలు, కాళికాదేవి ప్రత్యక్షము, భోజరాజు రాజ్యప్రాప్తి, భోజుని దగ్గర కాళిదాసు పండితుడుగా జేరుట, పండితులు ఓర్వలేమిచే కాళిదాసుపై భోజరాజునకు కొండెములు చెప్పుట, భోజరాజుసభలో అనేక సమస్యలు కాళిదాసు పూర్తిజేయుట, భోజరాజు భార్య లీలావతికి కాళిదాసునకు సంబంధము కల్పించి భోజరాజు అవమానపడుట, కాళిదాసును దూషించుట, కాళిదాసు ప్రయాణము, కాళిదాసుకొఱకై భోజరాజు చింతించుట, కాళిదాసు చరమశ్లోకము చెప్పుట, కాళిదాసునిర్యాణము, కాళిదాసుభార్య-శారద పునర్జీవింపజేయుట మొదలగు ననేక విషయములతో చక్కని పాటలతో నలరారుచున్న నాటకరాజము. వెల రు. 1-0-0

వలయువారు వ్రాయవలెను:—సరస్వతీ బుక్కుడిపో,
బెజవాడ (కృష్ణాజిల్లా).

నార—దేవీ! నాకుమాత్ర మేమి తెలియును? అతఁ డెంతబరువో యతనికే తెలియావలయు.

సత్య—కలికి! నాప్రాణేశుండు పరరాజులఁ గొట్టి తెచ్చి నా కిచ్చిన ధనమంతయుఁ దెచ్చి త్రాసున వేయుదును. ఇదేమో చిత్రముగా నున్నది! (ఆత్మానాథుఁడున్న త్రాసు కదలకుంటఁ గాంచి) అక్కటా! నా యింటనున్న ధనమునంతయుఁ ద్రాసున నైచితిని. కాని తులయించుకయైన కదలలేదు, ఇంక నేమి సేయుదు? ఇట్టి విపరీత మెందైనఁ గలదా?

క॥ చిరకాలపరిచయంబున
బరువెక్కింతయును లేదు ♦ ప్రాణేశ్వరుఁ డం
చలమున నిచ్చెను బెడఁ
గరిమను బరువయ్యె నితఁడు ♦ గర్వంబెదియో?

కృష్ణ—సత్యా! ఏమి యాలోచించెదవు? నీయింటనున్న ధనమంతయు నిక్కమునుగా నిండుకొన్నదేమి యగునా?

సత్య—నాథా! నిక్కము నా యింటనున్న ధనమంతయు నిదియే. ఇంక నొక్కవీసమైనను లేదు.

కృష్ణ—సత్యా! అట్లయిన నే నీ నారదునకు బానిస గావలసిన దేనా? ఎంతపని చేసితివి?

ఉ॥ నాకడ మీయనుగ్రహము ♦ నందు ధనరాసులు తెచ్చి నిండమై
చేకుఱియుండ మీబలుపు ♦ చేకొనఁజేయుట దెంత యౌను హా
వాకము మీరలిట్టి వసి ♦ వాటిగ నిస్పృహుఁ జేయుదుండ, నా
కాకులపాలుఁ గూర్పఁదగు ♦ నా? తగునా మగనాలికీ గతుల్? 6

సత్య—ప్రాణప్రియా! మీ మ్రొక్కెడదారినుండి ప్రతిగ్రహించు ప్రయత్నము నెప్పటికిఁ బనిమంతునా? కొంచెము మోపికచిక్కఁ బట్టుఁడు. (నారదునివంకఁ దిరిగి) మునీంద్రా! ధనముచే నలవి గాని యెడ, భక్తిచే నా హృదయేశుఁ దూఁచి కైకొన వచ్చుఁగదా!

నార—దేవీ! ధర్మమువిషయము నన్నడుగకుము. శ్రీకృష్ణుం డంగీకరించె. సత్యాదేవి యొసంగె. నేను గ్రహించితి. ఇతరవిషయముల మీ ప్రాణేశ్వరునే యడుగుము.

జాంబ—(శ్రీకృష్ణునివంకc దిరిగి) ప్రాణేశా! మీ రెట్లు లీదానమున కీయకొంటిరి.

చ॥ పడcతుల నెందఱందరినో ♦ పాణిగ్రహించినవాcడవయ్యు ని
న్నెడగుcదనాన నొక్క యలి ♦ వేణి ప్రదాన మొనర్పవేcడ నీ
వడుపున లాcతిభార్యల శు ♦ భంబు దలంపక వల్లె యంచు నీ
వొడcబడc బ్రాణనాథ! తగు ♦ నో తగదో యని చింతసేయవే?

సత్య—(కృష్ణుని పాదములపైc బడి) మనోహరా! నేc దెలివిలేక మిమ్ము దానమొనర్చిన, మనఋణానుబంధ మింతతోc దెగెనా యేమి? మాఱుపలుకరాదా?

చ॥ కటకట! ప్రాణనాథ! యిది ♦ కర్జమె నిర్జరమానిcగూడి యు
క్కటికము మానc ద్వత్ప్రియ ♦ కాంక్ష వ్రతంబొనర్చినట్టి న
న్నిటువలె నొంచి మానమువ ♦ హించి చరించు తలంపుమాని యిం
తటనయినన్ దయామతిని ♦ దావకముక్తిపథంబుc జూపుమా. 22

నాథా! నీ శరణుcజొచ్చితిని. నేcడు నా కన్నుల పొరలూడె. నా యజ్ఞానంబు గ్రహించితిని. నా కింక మిమ్ము దాస్యవిముక్తుcజేయు మార్గ ముపదేశింపుcడు.

నార—కృష్ణా! ఇంక నీవు మాటాడవచ్చును. వలసిన ప్రత్యుత్తర మిమ్ము.

కృష్ణు—సత్యా! నారదునే యడుగుము. అతcడే నీకుc ద్రోవc జూపును.

సత్య—మునీంద్రా! ఇంకనైన నన్ను వేధించుటమాని రక్షింపుము.

జాంబ—మునీంద్రా! మీరు మా ధనకనకవస్తువాహనాదులc దూcచి కైకొని నాథు వదలుcడు.

జరిగినవిషయములఁ దలపోసి నన్నెత్తిపొడుచునో? పతితః పర్వతో లఘు వందురుగదా!

జాంబ—సాత్రాజితీ! రుక్మిణీదేవి శాంతమూర్తి, కృపావిస్తారవారాశి, పావనచరిత్రి, పతివ్రతాశిరోమణి, దీనరక్షణకళాపారీణ. అక్క న్నఁటికిని దూలనాడదు. రమ్ము.

సత్య—అట్లే వచ్చెద. ఇంకను నాకీగర్వమెందులకు? రండు.

(నిష్క్రమింప యవనిక పడును.)


# భక్త తుకారామ్.

రచయిత: కే. బాలసరస్వతి, బి. ఏ., బి. యల్.

శ్రీ. సి. యస్. ఆర్. ఆంజనేయులుగారిచే నాంధ్ర దేశమందంతటను ప్రదర్శింపఁబడుచు పండిత పామరులు ప్రశంసల నందినది. సెంట్రల్ స్టూడియో వారిచే టాకీ చిత్రముగ వచ్చినది. తుకారాము శాంతము. పంచముడగు రోహిదాసు మూఢభక్తి. విద్యావతి యగు భార్య నీళ—అధికారాభిలాషిణి యగు తల్లి. ఈ సమస్యాసమన్వయమున మూర్ఖుడగు గోపీచందు న్యాయములు. కర్మయోగి యగు శివాజీ తుకారాం శిష్యుడగుట. మఠాధిపతియగు గంగాధరుని సనాతనాచార మౌర్ఖ్యము, భక్తి శృంగారకరుణా హాస్యరసములతో సాంఘిక, నైతిక, చరిత్రాత్మక భక్తిపూరిత నాటకము.

వెల రు 1—0—0 మాత్రమే.

వలయువారు: సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

